# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 15-2-2026 పేజీలు : 7



## ప్రజా సమస్యలపై అక్షర సమరం చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి

- ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి(డిఎఫ్ఓ) రాహుల్ కిషన్ జాదవ్



7 లో..

# శివోహం



వరంగల్ : మహాశివరాత్రికి జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యా యి. మహాశివరాత్రి పండుగను జరుపుకోవడానికి భక్తులు సిద్ధమయ్యారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదిన వేడుకల కు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. దేవాలయాల వద్ద క్యూలైన్లు, చలువ పందిళ్లు వేశారు. దేవాలయాల వద్ద జాగరణ చేసే భక్తుల కోసం సాంస్కృ తిక, ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో అన్ని పండుగలు పగలు జరుపుకుంటారు. రాత్రి సమయాల్లో జరుపుకునే ముఖ్య పండుగల్లో దీపావళి, తర్వాత శివరాత్రి మాత్రమే. శివరాత్రి రోజున ప్రతి శివ భక్తుని హృదయంలో వేద నాదాలతో శివనా మం ప్రతిధ్వనిస్తుంది. శివరాత్రి పర్వదినాల్లో శివదీక్షపరుల్లో భక్తి ప్రవాహం పరవళ్లు తొక్కుతుంది. శివరాత్రి జాగరణ మానవ జీవితాల నుంచి కష్టాల నుంచి పరిహారం చేసి ముక్తిదాతగా వరాలు కురిపిస్తుందనే నమ్మకం. ప్రతి శివా లయంలో శివరాత్రిని అతి పవిత్రంగా భక్తి తన్మయత్వం లో జరుపుకుంటారు. శివరాత్రి రోజు స్వామి లింగోద్భవుడై భక్తు లను అనుగ్రహిస్తాడు. జిల్లాలోని వేములవాడ రాజన్న క్షే త్రంతోపాటు జిల్లా కేంద్రంలోని శివాలయాల్లో ప్రత్యేక ఏర్పా ట్లు చేశారు. ఉపవాస దీక్షలో ఉండే భక్తులు శివాలయాలను సందర్శించి స్వామివారికి పూజలు చేయనున్నారు.



## ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ


వెంకటాపూర్/ ములుగు జిల్లా స్టాఫ్‌రిపోర్టర్ (ప్రజాజ్యోతి):ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ సెక్టార్ రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గుంటూరుపల్లి,రామమాను జాపూర్,చెంచు కాలనీ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న ప్రీ స్కూల్ పిల్లలకు శుక్రవారం యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామనుజా పూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రావుల రవి హాజరై చిన్నారులకు యూనిఫామ్ అందజేయడం జరిగింది.

మిగతా 6లో...

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు సర్పంచ్ శుద్ధ హస్తం

**రూ.30 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ అందజేత**

**చెన్నారావుపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తూ, రూ. 30,000 విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను శనివారం పాఠశాలకు విరాళంగా అందజేశారు. పాఠశాలలో సురక్షితమైన తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని హెడ్ మాస్టర్ మరియు విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆమె, విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు అత్యాధునిక ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువుపై శ్రద్ధ చూపగలరని, గ్రామ అభివృద్ధిలో భాగంగా పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని



పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి పెద్ద మనసుతో స్పందించిన సర్పంచ్ కి హెడ్ మాస్టర్ మానుపాటి పాపమ్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మల్లన్న జాతరను విజయవంతం చేయాలి

**ధర్మసాగర్, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీ గట మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో శనివారం తహశీల్దార్ కోమి వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేశారో, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్రావు ను అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అలాగే భక్తులకు సులభంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా శానిటైజేషన్ ఎర్పాటు చేయాలన్నారు. జాతర సమయంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తహశీల్దార్ తెలిపారు. అనం తరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు



ఏర్పాటు చేశామన్నారు. జాతరకు వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్రావు, గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ ఒగ్గుపూజారులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిక్యాతంపల్లిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**ధర్మసాగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో యూనివర్సిటీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న 7 రోజుల ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ సేవ ద్వారా సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. డా. అనిత రెడ్డి, డా. బి.ఎస్.ఎల్. సౌజన్య, డా. బి. రమదాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వాలంటీర్లు ఆలయ ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు.



# రాష్ట్రస్థాయి సీఎం కప్ కు ఎంపికైన మైనార్టీ స్కూల్ విద్యార్థులు


**ములుగు ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా జాకారం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జరిగిన సీఎం కప్ క్రీడలలో దేవగిరిపట్నం లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై.శ్రీలత తెలిపారు. ములుగు జిల్లా రెండవ ఎడిషన్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 - 26లో భాగంగా ఈనెల 9,10తేదీలో రాష్ట్ర స్థాయి ఆటలపోటీలకు దేవగిరిపట్నంలో గల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థినులు అయిన జె. ఆకాంక్ష అండర్-16,షార్ట్ పుట్ గోల్డ్ మెడల్ కు,ఈ.



పూజిత అండర్-14,రెజ్లింగ్ గోల్డ్ మెడల్ కు,ఎస్కే.రేష్మ అండర్-16 రెజ్లింగ్ గోల్డ్ మెడల్ కు,ఎస్కే రిజ్వాన,పి. శ్రీవేణి అండర్-16 వాలీబాల్ కు,పి.శ్రావ్య అండర్-16 కబడ్డీకి,జి.సన అండర్-16,6 వందల మీటర్ల పరుగు పందెంకు ఎంపికయ్యారు. వీరంతా ఈనెల 20,21,23 తేదీలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వై.శ్రీలత,పిఈటి ఎం.రజిని, ఉపాధ్యాయుల బృందం విద్యార్థినులను అభినందించారు.

# రాష్ట్ర పోటీలకు యువకుడు ఎంపిక

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఫిబ్రవరి 14):** సీఎం కప్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పసరగొండ అఖిరానంద్ ఎంపికైనట్లు అసోసియేషన్ బాధ్యులు అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి సంగి శరత్, కోశాధికారి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి, పాడుగుల శివకుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు తెలిపారు. ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా, బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపికలు నిర్వహించగా అఖిరానంద్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని నిజామాబాద్ లో ఈ నెల 20నుండి 23వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా అఖిరానంద్ మాట్లాడుతూ నన్ను క్రీడలో ప్రోత్సహించిన పాడుగుల శివకుమార్, పసరగొండ శివకుమార్, పసరగొండ సాయికుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్ర స్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఫిబ్రవరి 14):** మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్ తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన యోగ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి ఈనెల 21 న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. మోడల్ స్కూల్ నుండి నాగవెల్లి విగ్నేష్, రేళ్ళ సాయి వర్షిత్ లు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని వారి కృషి, పట్టుదలకి వ్యాయమ ఉపాధ్యాయులు అజయ్ మార్గదర్శకత్వం వల్ల ఈ విజయాన్ని అందుకున్నారని రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగ శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించడం మా పాఠశాలకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కోనాపురం గుట్టపై వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**సర్పంచ్ మైదం రాకేష్.**

**చెన్నారావుపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కోనాపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ గుట్టపై మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ తెలిపారు. ఈ పవిత్ర వేడుకలకు భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15న సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభం అవ్వనున్నట్లు తెలిపారు. స్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలు నిర్వహిస్తారు. భక్తుల కోసం స్క్రీనర్ (ప్రొజెక్టర్) ద్వారా ప్రత్యేక భక్తి కార్యక్రమాలను ప్రదర్శించనున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అల్పాహారం మరియు పండ్ల పంపిణీ చేయబడుతుంది అని అన్నారు. సర్పంచ్ రాకేష్ మాట్లాడుతూ... శివరాత్రి వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి మొక్కులు తీర్చుకోవాలని సాదరంగా ఆహ్వానించారు.

## ఘనంగా ఈగ మల్లేశం జన్మదిన వేడుకలు



వర్ధన్నపేట ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల కేంద్రంలో శనివారం వర్ధన్నపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు ఈగ మల్లేశం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈగ మల్లేశం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో దీర్ఘాయుష్మతో ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్దూరి సంజీవరావు, పెద్దూరి ప్రభాకర్, పెద్దూరి సత్యం, మార్త సారంగపాణి, చిప్ప వెంకటేశ్వర్లు, గడ్డం సదానందం, వన్నాల నాగరాజు, చిదురాల కేదారి, పాశికంటి రామచంద్రం, చెన్న చంద్రరావు, చెన్న వెంకటేశ్వర్లు, చెన్న శ్రీధర్, పిట్ట సతీష్, పెద్దూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

చెన్నారావుపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని ఖాదర్ పేట సమీపంలో శనివారం



తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. ఘటన వివరాల్లోకి వెళ్తే...వరంగల్ జిల్లా కరీమాబాద్ కు చెందిన బొమ్మగాని అనిల్ (39) ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 13న తన బంధువుల వివాహవేడుకకు హాజరయ్యేందుకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామానికి వెళ్లారు. వేడుక ముగిసిన అనంతరం, ఫిబ్రవరి 14వ తేదీ తెల్లవారుజామున సుమారు 12:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం (టిజి 03 జుఖ 0085) పై నర్సంపేట నుండి చెన్నారావుపేట వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఖాదర్ పేట గ్రామ శివారులోని మలుపు వద్దకు చేరుకోగానే వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న తాడిచెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనిల్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య రజినీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన

### ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ

గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:గణపురం మండలం నగరంపల్లి



గ్రామానికి చెందిన అజ్మీర జగ్గులు గారి గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోవడంతో వారి నిరుపేద పరిస్థితి గురించి తెలియగానే వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం బస్తా, మరియు బట్టలను పంపిణీ చేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్ తన్నీకొండ నాగరాజు పాల్గొన్నారు

# అంధకార గ్రామానికి వెలుగు దీపం

- ప్రతి వాడ ప్రతి వీధి పండు వెన్నెలలా మారిన గ్రామం
- వెలుగుల వెనుక సర్పంచ్ చీదురు శంకర్ సంకల్పం







పర్వతగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):
ఒకప్పుడు రాత్రి కాగానే చీకటిలో మునిగిపోయేది పర్వతగిరి గ్రామం.. వాడలన్నీ నిశ్శబ్దంగా, వెలుగు లేని వీధులతో కనిపించేది. కానీ నేడు అదే గ్రామం రాత్రివేళ పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. అందుకు కారణం.. పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం. పదవిలోకి వచ్చిన వెంటనే గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న వీధిలైట్ల లేమిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్పంచ్, ప్రతి వాడకు, ప్రతి వీధికి వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. మలుపులు, స్కూల్ పరిసరాలు, ఆలయాల దగ్గర అదనపు లైట్లు ఏర్పాటుచేసిగ్రామాన్ని పూర్తిగా వెలుగులతో నింపారు. ఇప్పుడు రాత్రివేళ గ్రామంలోకి అడుగుపెడితేచీకటి కాదు... భయం కాదు...కేవలంవెలుగుమాత్రమేకనిపిస్తోంది. మహిళలు,వృద్ధులు, విద్యార్థులుఇకనిర్భయంగాతిరుగుతున్నారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయనిగ్రామస్తులు స్పష్టంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇన్నేళ్లు చీకటిలో ఉన్న మా గ్రామాన్ని వెలుగులతో నింపారు. ఇది కేవలం లైట్ల పని కాదు మా జీవితాల్లోకి వచ్చిన మార్పు అని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పాలన అంటే కేవలం పథకాలు అమలు చేయడం కాదుప్రజల భద్రత, గౌరవం, జీవన ప్రమాణం పెంచడం అని సర్పంచ్ చీదురు శంకర్ నిరూపించారనిగ్రామ పెద్దలు ప్రశంసిస్తున్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

**బాదావత్ భాస్కర్ నాయక్**



చెన్నారావుపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామంలో గోర్ సేన బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు గ్రామంలోని స్థానిక దుర్గమ్మ దేవాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధుల సమక్షంలో 287వ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని, గోర్ సేన మండల అధ్యక్షులు బాదావత్ భాస్కర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15,16 తేదీలలో జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతిని కుల మతాల పార్టీలకతీతంగా సహకరించి ఈ మహత్తర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ధరావత్ కిషన్, భూక్య గోపాల్ నాయక్, అంగోత్ భద్రయ్య, బాదావత్ మేఘ్యు, రాజేందర్ హనుమ, బద్రు, మైబు,మోహన్ హాజరవుతున్నారని, ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. బంజార గిరిజనుల అందరిని ఏకతాటి పైకి తీసుకురావడానికి గిరిజనులను సన్మార్గంలో నడిపించడానికి సేవాలాల్ మహారాజ్ భక్తి భావంతో దైవంగా కొలిచి మెలగాలన్న ఉద్దేశంతో జయంతి కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించుటకు గ్రామ ప్రజలు సహకరించాలని సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి నాంది పలకాలని ఆయన తెలిపారు.

## కోటగుళ్ళ శివ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం




గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు లోఈ నెల 15న నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి గణపురం మండల కేంద్రంలోని దేవాలయాలు మండల అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను శనివారం అందజేశారు మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మ తల్లి, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం, దక్షిణముఖ ఆంజనేయ స్వామి సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులు వినయ్ లకు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ స్థానిక సిఐ కరుణాకర్ రావు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ఎస్ఐ రేఖ ఆశోక్, రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య , గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణలకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ ఆహ్వాన పత్రికలను అందజేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.



# ఆలయాల్లో వికలాంగులకు ప్రత్యేక దర్శనాలు కల్పించాలి

**- నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీమ్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగ అయిన శివరాత్రి సందర్భంగా ఆలయాల్లో వికలాంగులకు ప్రత్యేక దర్శనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం నగరంలోని పాపయ్య పేట చమన్ లో వారు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ప్రజలందరికీ మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆదివారం రోజున జరిగే శివరాత్రి ఉత్సవాలలో తెలంగాణలోని అన్ని శివాలయాలలో దివ్యాంగులకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించాలని మరియు దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం మరియు నీటి సదుపాయాలు కల్పించాలని పత్రికా రూపకంగా అన్ని శివాలయ చైర్మన్ లకు మనవి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి దికొండ సాయిరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు మండల వేణుగోపాల్, బండారి మహేందర్, బైల గోపి, గడాల రమేష్, బిల్లా రమేష్, ఎండి సాదిక్, చెన్నూరి మహేష్, పోరండ్ల సంపత్ మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో జరిగే మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలి

**-దేవస్థాన కమిటీ చైర్మన్ ఇందూరి శివారెడ్డి**



**సంగెం,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవస్థాన చైర్మన్ ఇందూరి శివారెడ్డి అన్నారు.ఆలయంలో జరిగే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరుండి పూర్తి చేయించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాప్రత్యేకంగాతాగునీట దుపాయం,విద్యుత్ దీపాల ఏర్పాటు,రోడ్డు మరమ్మతులు,ఆలయ పరిసరాల పరిశుభ్రత పనులు చేపట్టారు.ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, షామియానాలు ఏర్పాటు చేయడంతో పాటు భద్రత చర్యలు కూడా కట్టుదిట్టంగా అమలు చేయించారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ..మహాశివరాత్రి రోజున వందలాది మంది భక్తులు శివాలయాన్ని సందర్శిస్తారని,అందువల్ల ప్రతి భక్తుడు సుఖసంతోషాలతో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,గ్రామ పంచాయతీ సిబ్బంది,స్వచ్ఛంద సేవకుల సహకారంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తాం అని తెలిపారు.

# నూతన సిసిరోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన బాలసాని వేణు



**వెంకటాపురం,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం,వి.ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి వద్దనుండి బద్ది శ్రీరామ్మూర్తి ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు,సర్పంచ్ రమ్య,వెంకటాపురం మాజీ జెడ్పిటిసి ప్రస్తుత మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాయం రమణ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బాలసాని వేణు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డప్పటినుండి ఏజెన్సీ గ్రామాలలో మట్టి,కంకరతో ఉన్న రహదారులన్నీ సీసీ రోడ్లుగా మారుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజలకు అందుతున్నాయి కనుకనే మొన్న జరిగినటువంటి మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోవడం జరిగిందని అన్నారు.రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయం సాధించి రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్ రావు,గాండెర్ల నాగేశ్వరరావు,వార్డు మెంబర్ దర్రా రవి,ఆంజనేయులు,నవీన్,నరసింహారావు,వెంకటేశ్వర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు మానకొండూరు శాసనసభ్యులు తవ్వంపల్లి సత్యనారాయణను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు తూళ్ల రవి. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సి సెల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, మాజీ ఎంపిటిసి సూరారపు నిరంజన్, ఎస్సీ సెల్ నాయకులు, తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే మాదిగ మాదిగ ఉప కులాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా ఎస్సీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని సూచించారు.

# నర్సంపేట లో అభి వృద్ధి గెలిచింది

**అక్కల్ చెడ గ్రామంలో బాణసంచా పేల్చి సంబరాలు**



**చెన్నారావుపేట ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి):** నిన్న నర్సంపేట పట్టణంలో మున్సిపాలిటీ పైన కాంగ్రెస్ జెండా ఎగిరిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి ఎన్నికైన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ నర్సంపేట లో అభి వృద్దే గెలిచిందని ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ ఎన్ని మాయ మాటలు చెప్పిన పట్టణ ప్రజలు అభి వృద్ధికి పట్టం కట్టారని నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వం లోనే సాధ్యమని గత పది ఏళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి దొంగ జీవోలు తీసుకొచ్చి మోసం చేసిందని ప్రజలు గ్రహించారని వారు అన్నారు...వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే పెద్ది మాటలను నమ్మే పరిస్థితిల్లో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు.. నర్సంపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి లావుడ్యా వెంకన్న నాయకులు బోనగిరి సారయ్య బాధవత్ పెద్ద వీరు బాధవత్ వీరు పెద్దమ్మల రాజేందర్ ముత్యం భద్రయ్య బాధవత్ చందర్ తేజవత్ భద్రు గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క వార్డు సభ్యులు ఒంటరి రాజు బాధవత్ సురేష్ మాజీ వార్డు సభ్యులు ఆకుల అశోక్ షేక్ కయూజ్ తేజవత్ శివ పులిశెరు వెంకటేష్ పడిదం రాకేష్ తేజవత్ రాజు వీరు నాయక్ బాలు నాయక్ దేవా నాయక్ రవి నాయక్ గణేష్ నాయక్ స్వామి నాయక్ సురేష్ వీరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి సమ్మక్క సారలమ్మ ప్రసాదాల బహుకరణ

**పూజారి దురిశెట్టి నాగరాజు**



**నల్లబెల్లి,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):**వరంగల్జిల్లా నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి శివారులో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ పూజారి దురిశెట్టి నాగరాజు శనివారం నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూజారి నాగరాజు ఎమ్మెల్యేకు అమ్మవార్ల చిత్రపటంతో పాటు, వారి ఆశీర్వాదంగా బెల్లం (బంగారం )తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ, మద్ది మేడారం సమ్మక్క సారలమ్మల ఆశీస్సులు ఎమ్మెల్యే మాధవ రెడ్డికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన పాలనలో నర్సంపేట నియోజకవర్గం మరింత దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు.

# మల్లిఖార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా పల్లె నిరంజన్ రెడ్డి



**ధర్మసాగర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**వేలేరు మండలం మల్లికుదుర్ల శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి నూతన పాలకవర్గ కమిటీ నియామకమైంది. ఆలయ కమిటీ ఛైర్మన్ గా పల్లె నిరంజన్ రెడ్డి, డైరెక్టర్ లుగా పిండి బాలకొమురయ్య, కురుసపెల్లి ప్రేమానందం, మెరుగు కోమల, కొలను ఒగ్గు రాజు కుమార్, కోతి సాంబరాజు లు నియామకమైయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# జనవికాస ఆధరలో వికాస పిలల పుటినరోజు వేడుకలు




**హసన్‌పరి,ఫిబవరి-14(పజాజోతి):** జనవికాస ఆధరలో హసన్‌పరి కేదలో బుధవార వికాస పిలల పుటినరోజు వేడుకలు వైభవగా నిరహిచారు. ఈ సదరగా లక్షీనరసిహ ఆసుపతి వైదురాలు డాకర్ సధారాణి మాటాడుతూ పిలలు మచి చదువులు నేరుకుని భవిషతులో ఉనతగా ఎదగాలని ఆకాక్షిచారు. అవసరమైన చోట తన వతి పరగా సహాయ సహకారాలు అదిసానని పిలలకు హామీ ఇచారు.కేశవాపూర్ వాసి రామయ మాటాడుతూ ఎనేళుగా బాలవికాస కారకరగా కొనసాగుతూ ఇటువటి సేవా కారకమాలో పాలొనడ సతోషగా ఉదనారు. తాను చేసే సహాయ చినదైనా, పిలల నుచి నేరుకోవాలిన విలువలు ఎతో ఉనాయని పేరొటూ బాలవికాస సేవలను కొనియాడారు. సూరార సపత్‌రావు మాటాడుతూ పిలల పరిసితిని చూసినపుడు మనసు కలచివేసోదని, వారికి తాము ఉనామన భరోసా కలిచాలిన అవసర ఉదనారు.ఈ కారకమలో బాలవికాస సస పతినిధులు జోతి, అమూల, రమ, హసన్‌పరి కేద సమనయకరలు రమ, శోభ, మహేశరి, పద పాలొనారు. హసన్‌పరి పరిసర గామాల నూతన కారవర సరచులు కూడా హాజరై పిలలను పోతహిచారు. అధిక సఖలో పజలు పాలొని వికాస పిలల పుటినరోజు వేడుకలను ఘనగా నిరహిచారు.

# శ్రీ దూడేల మల్లికార్జునస్వామీ దేవస్థాన చైర్మన్ గా కారింగుల రాము ఎన్నిక



**పర్వతగిరి,పి్రబవరి14(ప్రజాజ్యోతి):** మండలంలోని గోపనపల్లి గ్రామంలోని శ్రీ దూడల మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ గా కారింగుల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ డైరెక్టర్లుగా చేగొండ యాదగిరి,పిట్టల రాజు,కందికట్ల మాధవి,బత్తుల రాజు,ను శనివారం రోజున దేవస్థానం ఆవరణలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపనపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ అశోక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున,వార్డు సభ్యులు రొడ్డ దిలీప్,నాంపల్లి నీలమ్మ,అల్లాడి సుజాత,వర్కల శివ,గ్రామ పార్టీ నాయకులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివపార్వతుల ఉత్సవ విగ్రహాల వితరణ

**పర్వతగిరి, ఫి్రబవరి 14 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం అన్నారం గ్రామ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి గ్రామ ఆలయ పురోహితులు రామగిరి దామోదరచారి మరియు వడ్లకొండ శ్రీనివాస్ సంధ్య దంపతులు 45 వేల రూపాయలు ఖర్చు చేసి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గుడికి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కోరికలు తీరి నందున శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను చేయించినట్టుగా వారు తెలిపారు.



# ములుగు మున్సిపల్ చైర్మన్ రేస్ లో నలుగురు మహిళా ఆశావాహులు






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈనెల 16న జరగనున్న నేపథ్యంలో చైర్మన్ పదవిని ఆశిస్తున్న నలుగురు బిసి మహిళలు పోటీలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నాలుగవ వార్డు నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజనచారి,మూడవ వార్డు నుండి గెలుపొందిన యాసం వసంత రవికుమార్, ఆరవ వార్డు నుండి గెలుపొందిన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,8వ వార్డు నుండి గెలుపొందిన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ చైర్మన్ పదవి కోసం మంత్రి స్థానిక ఎమ్మెల్యే అయిన దనసరి అనసూయ సీతక్క వద్ద ఈ నలుగురు మహిళా కౌన్సిలర్లు తనకు చైర్మన్ పట్టాన్ని కట్టబెట్టాలని తమదైన రీతిలో విన్నపం చేసుకున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 12 మంది కౌన్సిలర్లు గెలుపొందగా, బిఆర్ఎస్ కు ఐదు స్థానాలు,స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు,బిజెపి నుండి ఒకరు గెలుపొందారు. మున్సిపల్ చైర్మన్ పదవి బిసి మహిళకు రిజర్వుకావడంతో బిసి వర్గానికి చెందిన గుంటోజు పావని,చింత నిప్పుల చంద్రకళ,యాసం వసంత,నల్లెల్ల స్వాతి తమ తమ అభ్యర్థనను మంత్రి సీతక్క వద్ద ఉంచారు. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ నుండి గెలుపొందిన 12 మంది కౌన్సిలర్లను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు తీసుకువెళ్లి క్యాంపులో ఉంచినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో నలుగురి మహిళా కౌన్సిలర్లలో ములుగు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ దివంగత నల్లెల కుమారస్వామి తనయుడు భరత్ కుమార్ తన సతీమణి స్వాతిని ఎన్నికల రంగంలోకి దింపి గెలుపొందగా మంత్రి సీతక్క కు 2018అసెంబ్లీ ఎన్నికలలో నల్లెల్ల కుమారస్వామి కీలక పాత్ర పోషించారు.అనంతరం2021లో నల్లెల కుమార స్వామి కాలం చెశారు. ములుగు నియోజకవర్గంలో సీనియర్ వృద్ధ కాంగ్రెస్ నేతలలో ఒకరైన ఫ్రీడమ్ ఫైటర్ గుంటోజు నర్సయ్య తనయుడు శంకర్ కుమారుడి సతీమణి గుంటోజు పావని కాంగ్రెస్ పార్టీలో వృద్ధ కాంగ్రెస్ నాయకుడు గుంటోజు నర్సయ్య(దివంగతుడు) రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పావనికి మున్సిపల్ కుర్చీని కేటాయించాలని వారి కుటుంబసభ్యులు మంత్రి సీతక్క వద్ద విన్నవించుకున్నట్లు సమాచారం.మంత్రి సీతక్క 2004లో తెలుగుదేశం పార్టీ తరఫున రాజకీయ అరంగేట్రం చేసి పోటీ చేసినప్పటి నుండి నేటివరకు ఆమె వెన్నంటి ఉన్న సీనియర్ నాయకులు యాసం వసంత రవికుమార్ యాదవ సామాజిక వర్గం నుండి తన సతీమణికి మున్సిపల్ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని విన్నవించుకున్నట్లు సమాచారం.సీతక్కకు విధేయుడుగా అత్యంత విశ్వాసం గల నాయకుడిగా 2004 నుండి అసెంబ్లీ ఎన్నికల కాలంలో అంతరంగిక కార్యదర్శిగా ఉన్నాడు.కాగా ఇప్పుడు బిసి మహిళకు అవకాశం రావడంతో తన సతీమణి చింతనిప్పుల చంద్రకళకు చైర్మన్ పదవిని కట్టబెట్టాలంటూ బిక్షపతి మంత్రిని వేడుకున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఈ నలుగురి మహిళా కౌన్సిలర్లలో చైర్మన్ పదవి ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందోననే ఉత్కంఠ నెలకొన్నది. సోమవారం రోజున జరిగే మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఎవరిని వరిస్తుందోనని ములుగు జిల్లా నాయకులు పార్టీ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభకాంక్షలు

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్**



**పర్వతగిరి, ఫి్రబవరి 14 (ప్రజాజ్యోతి):** బంజారా (లంబాడీ) సమాజానికి ఆరాధ్య దైవం, గొప్ప సామాజిక మత సంస్కర్త. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తి సమీపంలో జన్మించిన ఆయన, పర్యావరణ రక్షణ, అహింస, మూఢనమ్మకాల నిర్మూలన, మరియు మహిళా గౌరవం కోసం బోధనలు చేశారు. ఆయన జయంతిని ప్రతి ఏటా ఫి్రబవరి 15న ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అహింసా పరమోధర్మం, పర్యావరణం (అడవుల) రక్షణ, నీటిని వృధా చేయకూడదని, మద్యాన్ని దూరం పెట్టాలని, మతమార్పిడులను నిరోధించాలని బోధించారు. బంజారాల అభ్యున్నతి కోసం పనిచేశారు. సమాజంలోని రుగ్మతలను, జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ ప్రభుత్వం ఫి్రబవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది ఈ సందర్భంగా మండల బంజారా (లంబాడీ) సమాజానికి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# స్పందన దశదిన కార్యక్రమం, నేతల నివాళులు



**వర్ధన్నపేట ఫి్రబవరి 14, ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండలం, ల్యాబర్తి గ్రామానికి చెందిన చిదుముళ్ళ ప్రశాంత్ సతీమణి చిదుముళ్ళ స్పందన దశదిన (పదవ రోజు) కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్ హాజరయ్యారు. వారు స్పందన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరియు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముళ్ళ భాస్కర్, కాలనీ నాయకులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండ్ల పెల్లి లస్వమ్మ మృతదేహానికినివాళులర్పించిన

**కాట్టపల్లి సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారి**



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి లస్వమ్మ శనివారం మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మచారి. ఈ సందర్భంగా మృత దేహానికి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చరూ. కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు రాపాక ప్రశాంత్ గ్రామస్తులు వార్డు సభ్యులు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు శివపార్వతుల కళ్యాణం

**ఆలయ ప్రధాన పూజారి మత్తగజం పంచాక్షరి**



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ రుద్ర కోటేశ్వర ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం రాత్రి 8:30 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులందరూ సకాలంలో విచ్చేసి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి , తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మత్తగజం పంచాక్షరి ఆలయ అర్చకులు తెలిపారు.

# ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ లో కొండూరు విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్**



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అధ్యక్షతన గాదె ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ లోమొదటి స్థానములో కొండూరు విద్యార్థిని కొమ్ము శిరీష ,రెండవ స్థానంలో కొండూరు విద్యార్థిని మండల శ్రావ్య మూడవ స్థానంలో మైలారం విద్యార్థి సిహెచ్ సుహాస్ రాజ్ నిలిచి నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాస్ అభినందిస్తూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.

# మహాశివరాత్రి పూజల కొరకు దేవాలయానికి ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి 21 వేల విరాళం

**పరపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిరుమలాయ పెల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం మహా శివరాత్రి ఉత్సవాల నిర్వహణ కొరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్సార్ అర్ ఫౌండేషన్ గ్రామస్తుల కోరిక మేరకు ఫౌండేషన్ నుండి 21,,000 రూపాయలు విరాళం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలోశ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం లో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకుస్థానిక ఉత్సవ కమిటీ వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 21,000 రూపాయలు చందా (విరాళం)ఇచ్చినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు, మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, ఉప సర్పంచ్ బక్క ఎల్లయ్య, మండల పార్టీ నాయకులు కుక్కల భాస్కర్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, సొమెందర్, గజావెల్లి రాజు, గజావెల్లి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి గ్రామ ప్రజలకు సర్పంచ్ సూచన



**పర్వతగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** గ్రామంలో ఎక్కడపడితే అక్కడ వ్యర్థ పదార్థాలు పడేస్తే కఠిన చర్యలు తప్పవని సర్పంచ్ చీదురు శంకర్ హెచ్చరించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ,పొలుకమ్మ చెరువు పరిసర ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలు పడేసిన వారికి పదివేల రూపాయల జరిమానా విధించబడును, వారిని పట్టించిన వారికి 1000 రూపాయల రూపాయల నగదు బహుమతి అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్లపై, కాల్వల్లో, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేస్తే వారికి జరిమానా విధించడమే కాకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను నిర్ణీత స్థలాల్లో మాత్రమే వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు.

# మిత్ర బృందం ఆర్థిక సహాయం



**సంగెం,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):** మండలంలోని పల్లారిగూడ గ్రామానికి చెందిన బొమ్మ రాజ్ కుమార్ ఆర్టీసీలో విధులు నిర్వర్తిస్తూ సస్పెన్షన్ గురై తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మదనపడుతూ గుండెపోటుతో గత నెలలో మరణించారు. విషయం తెలుసుకున్న మిత్రబృందం రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం రోజున అందించారు.ఊకల్ గ్రామంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ లో 1996-1997 బ్యాచ్ కు చెందిన మిత్రులంతా రూ లక్ష రూపాయల నగదును కూతురు ఆధ్య పేరు మీద ఫిక్సెడ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలు రాజ్ కుమార్ భార్య భవాని కి అందజేశారు.మృతునికి ఒక బాబు కూడా ఉన్నారు.భవిష్యత్తులో కూడా మరింత ఆర్థిక సహాయం చేస్తామని ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని మిత్ర బృందం బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు పనికర సత్యనారాయణయాదవ్,నాలగిరి ఆనంద్,డాక్టర్మోర్తాలరంజిత్అనీఫ్మామిళ్లలింగమూర్తి,చెంచురాజు,రాజేశ్వర్,గోనెరమేష్,రాజుపల్లారుగూడఉపసర్పంచ్బొమ్మ కోటేశం,సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ





**వెంకటాపూర్/ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ సెక్టార్ రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గుంటూరుపల్లి,రామమానుజాపూర్,చెంచు కాలనీ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉన్న ప్రీ స్కూల్ పిల్లలకు శుక్రవారం యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామనుజా పూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రావుల రవి హాజరై చిన్నారులకు యూనిఫామ్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల టీచర్ రజిత,అంగన్ వాడీ టీచర్లు నాగుల వరలక్ష్మి,ఎనగందుల సునీత,కట్ల పూజారాణి,ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అక్షర సమరం చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి

### - ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి(డిఎఫ్ఓ) రాహుల్ కిషన్ జాదవ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి దినపత్రిక అని ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి(డిఎఫ్ఓ) రాహుల్ కిషన్ జాదవ్ అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎఫ్ఓ ఛాంబర్ లో ప్రజాజ్యోతి – 2026 నూతన డైరీనీ ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాయితీతో కూడిన జర్నలిజం ఎవరికి భయపడకుండా పని చేసినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. పత్రికలు నిష్పక్షపాతంగా సమస్యలను బయటకు తీస్తే అవి పరిష్కారమై చాలామందికి న్యాయం



జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్,ఇతర రిపోర్టర్లు చుంచు రమేష్,రఫీ,ఆవుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి టాలెంట్ టెస్టులో జడ్.పి.హెచ్.ఎస్ ల్యాబర్తి విద్యార్థి ప్రతిభ

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:**
వర్ధన్నపేట మండల స్థాయి భౌతిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాల విద్యార్థి బొల్లం రామ్ చరణ్ (8వ తరగతి) ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన త్వరలో నిర్వహించనున్న జిల్లా స్థాయి భౌతిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో పాల్గొననున్నట్లు ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ మరియు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కొండ్లె వేణు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా భౌతిక శాస్త్ర బాధ్యులు కొండ్లె వేణు కుమార్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో సైన్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉందని, మన చుట్టూ ఉన్న ప్రతి అంశం సైన్స్‌పై ఆధారపడి నడుస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్‌పై అవగాహన పెంపొందించుకుని మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. అలాగే జిల్లా స్థాయిలో కూడా



వర్ధన్నపేట మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షిస్తూ విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏపీఎంసీ కమిటీ చైర్మన్, విద్యార్థులు పాల్గొని రామ్ చరణ్‌ను అభినందించారు.

## చోరీకి పాల్పడిన అనుమానితుల ఫోటోలు విడుదల

**ధర్మసాగర్, పిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**
ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం చర్చిలో జరిగిన పుస్తెలతాడు చోరీ ఘటనలో అనుమానితుల ఫోటోలను ధర్మసాగర్ పోలీసులు విడుదల చేశారు. హనుమకొండ భీమారం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి అనే మహిళ శనివారం చర్చిలో ప్రార్థనలు ముగించుకుని బయటకు వచ్చిన సమయంలో, ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడు గుర్తుతెలియని మహిళలు అపహరించినట్లు ఫిర్యాదు అందింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ధర్మసాగర్ పోలీసులు, సీసీటీవీ





దృశ్యాల ఆధారంగా ఇద్దరు అనుమానిత మహిళలను గుర్తించి వారి ఫోటోలను విడుదల చేశారు. ఈ మహిళలను ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే 8712685127 నంబర్‌కు సమాచారం అందించాలని ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రావు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రార్థనా స్థలాలు వంటి రద్దీ ప్రాంతాల్లో వ్యక్తిగత వస్తువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసులు సూచించారు.

# 17న రైతు భరోసా

### 1.46 కోట్ల ఎకరాలకు అందించేలా ప్రణాళిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 14**
రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా' నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైనట్లు తెలిసింది. ఈ నెల 17న రైతులకు పెట్టుబడిసాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. యాసంగి సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈ నిధులను ఒకే విడతలో రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కసరత్తు వేగవంతం చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. రైతులకు సాగు పెట్టుబడికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. మునిసిపల్ ఎన్నికల కోడ్, ఇతర సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియను ఇప్పుడు వేగవంతం చేశారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు డబ్బు అవసరమైన తరుణంలో ప్రభుత్వం రైతు భరోసా విడుదల చేస్తే తమకు ఎంతో ఊరట కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో 69,39,548 మంది రైతులకు ఎకరానికి రూ.6వేల చొప్పున రూ.8,744.13 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చారు. దాదాపు 1,45,73,000 ఎకరాలకు నిధులు అందించారు. ఈ యాసంగిలోనూ దాదాపు 1.46 కోట్ల ఎకరాలకు రైతు భరోసా అందనుంది. రైతు భరోసా కోసం ప్రభుత్వం రూ.9వేల కోట్లను ఖర్చు చేయనుంది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు శివపార్వతుల కళ్యాణం

**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ రుద్ర కోటేశ్వర ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం రాత్రి 8:30 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులందరూ సకాలంలో విచ్చేసి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి , తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మత్తగజం పంచాక్షరి ఆలయ అర్చకులు తెలిపారు.

## గుండ్ల పెల్లి లస్వమ్మ మృతదేహానికినివాళులర్పించిన కాట్టపల్లి సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి లస్వమ్మ శనివారం మరణించగా వారి పార్థివదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాట్రపల్లి గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మాచారి. ఈ సందర్భంగా మృత దేహానికి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చరూ. కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు రాపాక ప్రశాంత్ గ్రామస్తులు వార్డు సభ్యులు కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ లో కొండూరు విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్**



**రాయపర్తి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అధ్యక్షతన గాదె ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్ లో మొదటి స్థానములో కొండూరు విద్యార్థిని కొమ్ము శిరీష ,రెండవ స్థానంలో కొండూరు విద్యార్థిని మండల శ్రావ్య మూడవ స్థానంలో మైలారం విద్యార్థి సిహెచ్ సుహాస్ రాజ్ నిలిచి నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాస్ అభినందిస్తూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.